# అభివృద్ధి ప్రదాత 'కోరుకంటి'



జ్యోతినగర్(రామగుండం) : ఆశ్వీరాద సభలో మాట్లాడుతున్న మేయర్ అనిల్ కుమార్

- ఎమ్మెల్యేగా చందర్‌ను గెలిపించుకోవాలి
- మేయర్ అనిల్ కుమార్, కార్పొరేటర్ కౌశిక లత

జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 23: రామగుండం అభివృద్ధి ప్రధాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత కోరారు. బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి పిలుపు మేరకు రామగుండంలోని అయోధ్యనగర్‌లో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలతో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మూడోసారి సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఇక్కడ రామగుండం అభివృద్ధి ధ్యేయంగా కోరుకంటి చందర్ అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. మరింత అభివృద్ధి కోసం కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా చందర్‌ను గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. ఇక్కడ మున్సిపల్ కార్పొరేటర్ బాలరాజ్ కుమార్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, కుక్క గంగాప్రసాద్, మద్దికుంట శంకర్, కౌశిక భరత్, మాడిశెట్టి రవి, ధారంగుల కుమార్, జమీల్, ముస్తాఫా, శిరంశెట్టి శ్రీనివాస్, అల్లి గణేశ్, మాచర్ల నరేశ్, మల్లంపల్లి అనసుర్య, కుక్క సుమలత, గొపతి వసంత, తుండ్ల స్వరూప, కాసెట్టి లత, లక్ష్మీ, పెరుక శంకరయ్య, కుమార్, గోపాల్, రవి, శ్రీను, నసీమ, సుశీల ఉన్నారు.



గోదావరిఖని : 40వ డివిజన్‌లో ఇంటింట ప్రచారం చేస్తున్న నాయకులు

గోదావరిఖని, నవంబర్ 23: ఈనెల 30న కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పలువురు కార్పొరేటర్లు కోరారు. ఈమేరకు 47వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ సదానందం ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. రాష్ట్రం సాధించిన కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని, రెండోసారి చందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రశాంతమైన పాలన సాగుతున్న క్రమంలో వేరే పార్టీలు అధికారంలోకి వస్తే సమస్యలు వస్తాయన్నారు. అలాగే 40వ డివిజన్‌లో ఎమ్మెల్యే చందర్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, కార్పొరేటర్ దుబాసి లలితలు ఇంటింట ప్రచారం చేపట్టారు.

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న సీఐ

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 23 : ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని గోదావరిఖని టూటౌన్ సీఐ సూరం వేణుగోపాల్ ప్రజలను కోరారు. ఓటు హక్కు వినియోగంపై రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల వేళ ద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## ఓటు హక్కుపై కార్మికులకు అవగాహన

జ్యోతినగర్, నవంబర్ 23: ఓటు ప్రాముఖ్యత, ఓటు హక్కుపై ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులకు గురువారం ఎన్టీపీసీ ఈడీసీ హల్‌లో స్వీప్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ సాధార ఎన్నికల పరిశీలకులు రాజేశ్‌సింగ్ రాణా, ఆర్వో అరుణశ్రీలు పాల్గొని ఓటు ఆవశ్యకతను వివరించారు. కార్మికులు ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా మద్యం, డబ్బు పంపిణీ, అసత్యపు ప్రచారాన్ని నివారించి చైతన్యవంతంగా ఆలోచించి సమర్థవంతమైన అభ్యర్థిని ఎంచుకొని ఓటువేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్మికులతో ఓటరు ప్రతిజ్ఞను చేయించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, ఎన్టీపీసీ హెచ్ఆర్ మేనేజర్ పీఎన్ షాహ, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రవూఫ్ వుఫ్‌ఖాన్ పాల్గొన్నారు.



ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న కార్మికులు

# కొప్పులకు మద్దతుగా బీఆర్ఎస్ ప్రచారం



ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,నవంబర్23: ధర్మారం మండలం బొట్లవనపర్తి లో సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లెపల్లి లింగయ్య ఆధ్వర్యంలో గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఉదయం ఉపాధి పనులకు వెళ్లిన కూలీలను కలిశారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. మంత్రి కొప్పుల గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల వివరాను వెల్లడించారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఈశ్వర్‌ను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. వార్డు సభ్యుడు రెడపాక వినోద్ కుమార్, యూత్ అధ్యక్షుడు బోట్ల కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ దారవేణి ఓదెలు, దారవేణి చిన్న ఓదెలు, మాజీ వార్డు సభ్యులు ధారవేణి భూమయ్య, బిరుదుల మల్లయ్య, కోండ్ర బాబు,ఆకారి అంజయ్య, ధారవేణి పోచయ్య, దారవేణి సాగర్, కల్లపెల్లి శేఖర్, వాలుక సాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల కరస్పాడెంట్

### కరాటే పోటీల్లో పతకాలు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 23: ఇటీవల కరీంనగర్‌లో సీఎస్‌కేఐ ఆధ్వర్యంలో జరిగిన ఆల్ ఇండియా చాంపియన్‌షిప్ కరాటే పోటీలో గోదావరిఖని సెక్రెడ్ హార్ట్ విద్యార్థి ఎం అమృత్ సాయి రెండు పతకాలు సాధించాడు. ఈ మేరకు గురువారం విద్యార్థిని పాఠశాల కరస్పాడెంట్ సిస్టర్ లవ్‌లీ జాకబ్, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, సిస్టర్ ఇన్నమ్మ అభినందించారు.

### ఎన్టీపీసీలో వెండర్‌మీట్

జ్యోతినగర్, నవంబర్ 23: ఎన్టీపీసీ పరిపాలన భవన్‌లో గురువారం యాజమాన్యం ఎస్సీ, ఎస్టీ, మహిళా ఎంఎస్ఎంల కోసం స్పెషల్ వెండర్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని చేపట్టింది. విక్రేతల ఒప్పందాలు, కొనుగోలు పక్రియను వివరించారు. పెరుగుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళా ఎంఎస్ఎంఈఎస్ భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. ఎన్ఎస్ఐసీ, ఎంఎస్ఎంఈ పాలసీల గురించి విక్రేతలకు తెలిపారు. వెండర్ పేమెంట్ పోర్టల్ పనితీరుపై విక్రేత్రలకు అవగాహన కల్పించారు. వర్చువల్ ద్వారా ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌వీ దశరథ్, మేనేజర్ కౌశిక్, ఐటీ–ఈఓసీ డీజీఎం విక్రమ్ పాండేలు వెండర్స్‌కు సంబంధించిన అంశాలను ప్రసంగించారు. ఇక్కడ కరీంనగర్‌కు చెందిన దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధికారి శైలజ, ఎన్టీపీసీ సీజీఎం కేధార్ రంజన్ పాండు, ఉన్నతాధికారులు ఉన్నారు.

### అవగాహన సదస్సు

సుల్తానాబాద్ రూరల్,నవంబర్23: మండలం లోని గర్రెపల్లి మోడల్ స్కూలో గురువారం మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, హెల్ప్ లైన్ నంబర్ 1098లపై అవగాహన కల్పించారు. ఉన్నత చదువులు, ఉపకార వేతనాలు, సంక్షేమ పథకాలు, తల్లిదండ్రులకు ఉపయోగ పడే స్కీమ్‌లను వివరించారు. కార్యక్రమంలో జీసీడీవో కవిత, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భిక్షం, మహిళా సాధికారిత కేంద్రం కో–ఆర్డినేటర్ అరుణ, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

### హోం ఓటింగ్ పోలింగ్

జ్యోతినగర్, నవంబర్ 23: 12డీ విధానంతోలో 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగులు తమ ఇండ్ల నుంచి ఓటు వేసేందుకు రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన రెండు రోజుల పోలింగ్ గురువారం ముగిసింది. 331 ఓట్లకు గాను 306 ఓటు హక్కు వినియోగిం చుకున్నారని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి జే అరుణశ్రీ తెలిపారు.

### సాయం అందజేత

ధర్మారం,నవంబర్23: నంది మేడారం గ్రామానికి చెందిన పొలవేని రాజేశం ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందాడు. పేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన చిప్ప మణి శర్మ మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి తన వంతు సహాయం గా రూ. 5,000 అందజేశారు. ఇక్కడ నంది మేడారం యాదవ సంఘం అధ్యక్షు డు ఆవుల రాజేశం, నేరేళ్ల రమేశ్, సందెల దినేశ్, బోనాల సాయి, ఆవుల కుమార్, కొండ మణి,శ్రావణ్ పాల్గొన్నారు.